ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

క్రీడలో రాణిస్తే వ్యక్తిగత గుర్తింపు

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 121 మంగళవారం 24-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

క్రీడల్లో రాణిస్తే వ్యక్తిగత గుర్తింపు లభిస్తుంది..

ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి, సిఐ రంజిత్ రావు

ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

క్రీడారంగంలో రాణిస్తే వ్యక్తిగతంగా గుర్తింపు లభిస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, సిఐ రంజిత్ రావు లు అన్నారు , సోమవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులకు కోకో, కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు..

పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అధినేత నరేందర్ రెడ్డి, సిఐ రంజిత్ రావు లు మాట్లాడుతూచదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతని ఇవ్వాలని క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని, క్రీడలతో నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే నైపుణ్యాలు అభివృద్ధి చేస్తాయన్నారు, క్రీడల్లో గెలుపోవటములను సమానంగాతీసు కోవాలన్నారు. ముందుగా విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించిన అనంతరం అతిథులు క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను



ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై చంద్రకుమార్ , సీనియర్ క్రీడాకారుడు గాజుల రాజమల్లు తో పాటు ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాము..

కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్

మల్లాపూర్ మండలంలోని కాంగ్రెస్ శ్రేణుల హడావుడి పండుగ వాతావరణాన్ని సృష్టించాయి.సోమవారము వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు పర్యటించారు.ఈ సందర్భంగా అర్హులైన పేద ప్రజలకి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అలాగే ఇందిరమ్మ పెన్షన్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకాంత్ ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, మండల అధ్యక్షులు మాట్ల సోమయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలు పట్టించుకోని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్..

తిరుపతి ప్రత్యక్ష సాక్షి, మంచిర్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్

వేమనపల్లి మండలంలో అధ్వానంగా ఉన్న రోడ్డు ఆందోళనలో ప్రజలు ప్రభుత్వం ఇప్పటికైనా పట్టించుకోని బెల్లంపల్లి నుండి వేమనపల్లికి వచ్చే రోడ్డు నాగారం టు వేమనపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు ఇప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదని ప్రజలు అవస్థలు పడుతున్నారని ప్రభుత్వాలను పాలకులు ఎప్పటికైనా కనువిప్పు కావాలని కోరారు ఆపదలో జ్వరాలు వృద్ధులకు మరియు గర్భిణీ స్త్రీలకు ప్రసవించడానికి ఉన్నటువంటి పరిస్థితులు వారిని పట్టించుకోనటువంటి ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు సమస్యలు పరిష్కరించాలని వేమనపల్లి మండల ప్రజలు కోరుతున్నారు రోడ్డు నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించాలని పాలకులు ప్రజల సమస్యలు తీర్చాలని ఇప్పటికైనా ప్రభుత్వానికి కనువిప్పు కావాలని కోరుతున్నారు..

గత ఏళ్ల తరబడి నుండి పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన కనీసం నాగారం నుండి వేమనపల్లికి ఏమాత్రం రోడ్డు సౌకర్యం లేక ప్రజలు నానా తిప్పలు పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ గారు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ప్రజలు డిమాండ్ చేశారు ఎన్నికల్లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లి స్థానికంగానే ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు ఇప్పుడు ఆ మాట మర్చి పోయారని ఇప్పుడు బెల్లంపల్లిలో ఉండలేక హైదరాబాదులో ఉంటూ ఎప్పుడూ ఒకసారి బెల్లంపల్లికి వస్తూ పట్టి పట్టనట్టు ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని తెలిపారు అలా కాకుండా బాధ్యతగా స్థానిక ఎమ్మెల్యే వినోద్ వెంటనే స్పందించి ప్రజలకు ప్రయాణ రోలు సౌకర్యం కల్పించాలని తెలిపారు వేమనపల్లి మండలంలో మౌలిక సమస్యలతో పాటు అన్య సమస్యలకు ప్రజలు పట్టించి ప్రజల సమస్యలు పట్టించుకోవాలని తెలిపారు వేమనపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల పైన స్పందించడం లేదని సమస్యలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మాజీ జెడ్పిటిసి ఆర్ సంతోష్ కుమార్ ప్రజలకు అందుబాటులో లేక ప్రజల సమస్యలు పట్టించుకోలేక నిరుపేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమయ్యారు ఇప్పటికైనా జెడ్పిటిసి ఆర్ సంతోష్ కుమార్ తన విధానాలను మార్చుకొని అనుకూలంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ చెన్నూర్లో ఉండకుండా స్థానికంగా మండల కేంద్రంలోని ఉండాలని అదేవిధంగా ప్రజా సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేయాలని ప్రజలు కోరారు.

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకుల ఎంపికకు ఇంటర్వ్యూలు..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వృత్తి విద్యా శిక్షణ కోర్సుల శిక్షకుల (ఫ్యాకల్టీ) ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు.?2026-27 విద్యా సంవత్సరానికి మొత్తం 6 విభాగాలకు సంబంధించి ఈ ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఇందులో టైలరింగ్ (2 కోర్సులు) ఫ్యాషన్ డిజైనింగ్ (2 కోర్సులు), బ్యూటీషియన్ (1 కోర్సు) కంప్యూటర్ శిక్షణ (1 సెంటర్) పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టుల కోసం మొత్తం 18 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా,వారికి,ఇంటర్వ్యూలు నిర్వహించారు.

ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ సీహెచ్. అశోక్ మాట్లాడుతూ,సింగరేణి సేవా సమితి ద్వారా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న వృత్తి శిక్షణ కోర్సుల వల్ల ఎంతో మంది స్థానికులు నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి పొందుతున్నారని తెలిపారు. 2026-27 సంవత్సరానికి అత్యంత పారదర్శకంగా ఫ్యాకల్టీ ఎంపిక ప్రక్రియను పూర్తి చేశామని,ఎంపికైన 6 గురు అభ్యర్థులు



త్వరలో ప్రారంభం కానున్న తరగతులకు శిక్షకులుగా నియమితులవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూ ప్రక్రియను ఎస్.ఓ టు జిఎం జి.ఎల్. ప్రసాద్, ఏజీఎం (ఎఫ్ అండ్ ఏ)ఆర్.వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ ,డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్, డీజీఎం (ఐఇడీ) కిరణ్ కుమార్, సీనియర్ పీవో ఆర్. సత్యనారాయణ పర్యవేక్షించి నిర్వహించారు.

లక్షణాలు గుర్తిస్తే.. ప్రమాదం దూరం

3లో

కేటీఆర్ దమ్ముంటే వరంగల్ పశ్చిమలో పోటీచేయ..

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పులపాలు..
వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని..





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. సోమవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యం (డీసీసీ భవన్)లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన వైఫల్యాలను ఎండగట్టారు.

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ వంద అబద్ధాలు చెప్పి ప్రజల ను మోసం చేశారని, ప్రజలు వందసార్లు ముక్కు నేలకు రాసినా ఆయనను క్షమించే పరిస్థితిలో లేరని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన కొబ్బరికాయలు కొట్టడం, శిలాఫలకాలు వేయడానికే పరిమితమైందని, నిజంగా అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు ఆ పార్టీని ఎందుకు ఓడించేవారని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా వదిలేసిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటి గా పూర్తి చేస్తోందని తెలిపారు. ఇందుకు కాళోజీ కళాక్షేత్రమే నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం సుమారు రూ. 20 కోట్లతో పిల్లర్లు, స్లాబ్ పనులు చేపట్టి నిర్మాణాన్ని అసంపూ ర్తిగా వదిలేసిందని, నిర్మాణ నాణ్యతపై ఎన్ఐటీ నిపుణు లతో పరిశీలన చేయించాల్సి వచ్చిందని వివరించారు. భవనం పటిష్టత కోసం మరో రూ.10 కోట్లు కేటాయించి నప్పటికీ ఆ నిధుల వినియో గంపై అవకతవకలు జరిగా యని ఆరోపించారు. దీనిపై విజిలెన్స్ విచారణ కొనసా గుతోందని తెలిపారు.తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి న తర్వాత సంబంధిత శాఖ లతో సమీక్షలు నిర్వహించి, కుడా, పర్యాటక శాఖల సమన్వయంతో కళాక్షేత్రం పనులను ముందుకు తీసుకెళ్లామని, సుమారు రూ. 80 కోట్ల నిధులు సమ కూర్చి పనులు చేపట్టామని వివరించారు.గతంలో అసం పూర్తిగా వదిలేసిన పనులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు.

అదే విధంగా రింగ్ రోడ్డు పేరుతో గత ప్రభుత్వం హడావుడి చేసి, శంకుస్థా పనలు చేసినప్పటికీ ఆ ప్రాజెక్టుకు సంబంధించిన జీవోనే రద్దయిందని విమర్శిం చారు. వరంగల్ విమానా శ్రయానికి గతంలో 696 ఎకరాల 14 గుంటల భూమి మాత్రమే ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత మరో 253 ఎకరాల భూమిని సేకరించిం దని, ఇందుకోసం రూ.205 కోట్లకు పైగా ఖర్చు చేసిందని తెలిపారు.నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.550 కోట్లతో వాటర్ వర్క్స్ ఆధునీకరణ పనులు చేపట్టా మని, నాలుగు అంగుళాల పైపుల స్థానంలో ఎనిమిది అంగుళాల పైపులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పనులు ప్రారంభ మయ్యాయని, యూనివర్సిటీ పరిసరాల్లోనూ పైపులైన్లు చేరుకున్నాయని వివరించారు. పాలిటెక్నిక్, ఐటీఐ, మదవీధుల అభివృద్ధికి కూడా నిధులు కేటాయించి నట్లు తెలిపారు.గత ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులపై పూర్తి ఆధారాలు, జీవోలు, నిధుల కేటాయింపులతో బహిరంగ చర్చకు తాను సిద్ధమని నాయిని సవాల్ విసిరారు. హనుమకొండ చౌరస్తాలోనే చర్చకు రావాలని బీఆర్ఎస్ నాయకులను కోరారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని నిధులు తీసుకొచ్చింది, కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తోందో ప్రజల సమక్షంలో వివరిస్తానన్నారు.వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చకు రావాలని, అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు ప్రజల తీర్పును ఎందుకు ఎదుర్కో లేకపోయారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.మాస్టర్ ప్లాన్‌ను సైతం సక్రమంగా అమలు చేయలేని గత పాలకులు ఫ్యూచర్ సిటీ గురించి మాట్లాడటం హాస్యాస్ప దమని విమర్శించారు. అభి వృద్ధి పేరుతో గతంలో ప్రాజెక్టు లను ప్రారంభించి, వాటిని అసంపూ ర్తిగా వదిలేసి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేయడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారిందన్నారు. బీఆర్ఎస్ నాయకులు గతంలో ఇచ్చిన హామీలు, ప్రారంభించిన ప్రాజెక్టులు, వాటి ప్రస్తుత పరిస్థితిని ప్రజలు గమనిస్తు న్నారని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. శిలాఫలకాలకే పరిమితమైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేస్తూ వరంగల్ అభివృ ద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.మీ హయాంలో జరిగిన అభివృద్ధిపై మీకు నమ్మకం ఉంటే కేటీఆర్ వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో పోటీ చేయాలని సవాల్ విసిరారు ఎమ్మెల్యే నాయిని. అనంతరం

ఎంపీ కడియం కావ్య మాట్లాడు తూ..బీఆర్ఎస్ పదేళ్ల పాలన లో అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందించ లేకపోయారని విమర్శించారు.నిరుపయోగంగాశిథిలావస్థకు చేరిన ఇళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి మరమ్మతులు చేపట్టి లబ్ధిదా రులకు అందజేస్తోంద న్నారు. గత ప్రభుత్వం విద్యావ్యవస్థపై సరైన సమీక్షలు నిర్వహించ కుండా నిర్లక్ష్యం చేసిందని అన్నారు.మహిళల సమస్య లను పరిష్కరించలేని బీఆర్ ఎస్ నాయకులు మహిళా సమస్య లపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యా నించారు.పదేళ్లలో తెలంగాణ ను సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన కేసీఆర్, మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి అదే పరిస్థితి ఎదురవుతుందని విమర్శిం చారు.వరంగల్ విమానాశ్రయా నికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో కీలక ముందడుగు వేసిందని, టెండర్ల ప్రక్రియను పూర్తి చేశామని తెలిపారు. హనుమకొండలో ఐటీ టవర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని, స్థల పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారని వెల్లడించారు. కాళోజీ కళాక్షేత్రం రెండో అంతస్తులను కమర్షియల్ కాంప్లెక్స్‌కు అద్దెకు ఇచ్చేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే జీవోలు జారీ చేసిందని గుర్తుచేశారు. అప్పుల తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో కూడా చైర్మన్ గుండు సుధారాణి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బోద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట్రాజం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, హనుమకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి ప్రియాంక, మాజీ కార్పొరేటర్లు తోట వెంకన్న, జక్కుల రవీందర్ యాదవ్, మామిండ్ల రాజు, పోతుల శ్రీమాన్, తాడిశెట్టి విద్యాసాగర్, వీర గంటి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోట రాజ్ కుమార్, నాయకులు తడక సుమన్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, డాక్టర్ అనిల్, నలబోలా సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

రక్షణ లేక రోడ్డున పడ్డ గోమాతలు..

కవర్లు తింటూ మృత్యువుకు చేరువలో..

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో గోమాతల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. రక్షణ లేకుండా, బాధ్యత మరిచిపోయిన యజమానులు వదిలేయడంతో గోమాతలు రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. హోటల్, రెస్టారెంట్, దుకాణాల ముందు, రోడ్లపై పారేసిన ప్లాస్టిక్ కవర్లు, వట్టముక్కలు, చెత్తాచెదారం తింటూ రోజురోజుకూ గోమాతలు ఆరోగ్యం దెబ్బతిని చివరకు మరణిస్తున్నాయి. ప్లాస్టిక్ తినడం వల్ల కడుపులో పేరుకుపోయి, జీర్ణం కాక ఎన్నో గోమాతలు నరకయాతన అనుభవిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు, రోడ్లపై అడ్డంగా తిరుగుతున్న గోమాతల వల్ల రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. రాత్రి వేళల్లో వాహనదారులు వాటిని గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నో మార్లు పేపర్లో ఇటు టీవీలో వార్తలు వచ్చినప్పటికీ అయినా ఇటు యజమానులు కానీ, మున్సిపల్ అధికారులు కానీ పాలకవర్గం కానీ ఎవరూ కూడా వాటిని రక్షించే ప్రయత్నం చేయడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

వెంటనే జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ



తీసుకొని, గోమాతలను రక్షించే ప్రయత్నం చేయాలని, వదిలేసిన యజమానులపై చర్యలు తీసుకోవాలని, పట్టణంలో గోశాల ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గోవును దేవతగా కొలిచే మన సంస్కృతిలో, గోమాత ఇలా రోడ్డున పడి అలమటించడం మనందరికీ సిగ్గుచేటని, ఇకనైనా అందరూ మేల్కొని గోమాతలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

పోశాల మల్లికార్జున్ మాతృమూర్తి అనసూర్య మృతి

మృతదేహాన్ని సందర్శించిన వివిధ సంఘాల ప్రతినిధులు



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ నగరంలో గల రంగసాయిపేట లోని జై హనుమాన్ పరపతి సంఘం అధ్యక్షుడు, పోషాల మల్లిఖార్జున్ గారి తల్లి పోషాల అనసూర్య (92) ఈరోజు ఉదయం మృతి చెందారు. వీరికి ముగ్గురు కుమారులు పోశాల ప్రభాకర్, సత్యనారాయణ, మల్లికార్జున్, కుమార్తె బత్తిని రేణుక సంతానం కలదు అనసూర్య మృతి పట్ల స్థానిక రంగసాయిపేటలోని జనతా పరపతి సంఘం కమిటీ సభ్యులు, మిత్ర పరపతి సంఘం కమిటీ సభ్యులు, జై హనుమాన్ పరపతి సంఘం కమిటీ సభ్యులు, వినాయక పరపతి సంఘం కమిటీ సభ్యులు, కాకతీయ సేవా సమితి కమిటీ సభ్యులు, వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, మాజీ 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పెరుమండ్ల రమేష్ బత్తిని వీరభద్రయ్య, అనుమాండ్ల రమేష్, కత్తి సాంబయ్య, పాలకుర్తి సుమన్ డాక్టర్ బొమ్మెర కుమార్, డాక్టర్ అంజయ్య సాయిలు కేడల చంద్రమౌళి, జనార్ధన్ తదితరులు హాజరై మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.. ఈరోజు సాయంత్రం 4 గంటలకు పోషాల మల్లిఖార్జున్ గారి స్వగృహం ఆదర్శ కాలనీ రంగశాయిపేట లో అంత్యక్రియలు ప్రారంభమై ఖమ్మం హైవే మెయిన్ రోడ్డు నుండి డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ రంగసాయిపేటలోని పులాయికుంట హిందూ స్మశాన వాటికలో భౌతిక గాయానికి అంతక్రియలు జరిగాయి,

మార్కండేయ మందిర నిర్మాణానికి విరాళం

అందించిన కర్నాల బాలకృష్ణ రాజమణి దంపతులు..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లిపట్టణంలో సోమవారం ఇల్లేందుల సుభాష్ గారి కుమారుడు ఇల్లెందుల బాలకృష్ణహౌ రాజమణిహౌహౌదంపతులు అక్షరాల ఇరవై ఐదు వేల ఒక వంద పదహారు రూపాయలు 25,116 విరాళంగా ఇచ్చిహౌహౌశివ భక్తహౌహౌమార్కండేయ మందిర పునర్నిర్మాణంలో శాశ్వత సభ్యులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపలి రాజారాం మాట్లాడు వీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీ శివభక్త మార్కండేయ స్వామి శ్రీ శక్తి గణపతి శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిఅనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం ఉపాధ్యక్షులు సంకు ఆనంద్ అన్నం నాగరాజ్ కోశాధికారి బేతు భాస్కం సహాయ కార్యదర్శి నడికట్ల సత్యనారాయణ,ద్యావనపల్లి ప్రసాద్ బింగి బాలరాజ్ సాంస్కృతిక కార్యదర్శి మర్రి భాస్కర్ కార్యవర్గ సభ్యులు గురూడు హన్మాండ్లు, జిల్లా ఉపాధ్యక్షులు మానాల రాజారాం పట్టణ ప్రధాన కార్యదర్శి గాజంగి నాగరాజ్‌హౌహౌమరియుహౌహౌవాసాల బాలరాజ్ వడ్డేపల్లి రాఘవులుహౌహౌతదితరులు పాల్గొన్నారులి

అర్హులైన కార్మికులకు లేబర్ కార్డు ఇవ్వాలి..



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ జిల్లా కలెక్టరేట్ గ్రీన్ వెన్ సెల్లో సూపర్ జాయింట్ కలెక్టర్ . గారిని కలిసి వరంగల్ జిల్లాలోని అర్హులైన కార్మికులకు లేబర్ కార్డు తో పాటు. పెళ్లి కానుక. ప్రసవ సహాయం. అప్రూవల్ ఇవ్వవలసిందిగా .కోరడం జరిగింది. తక్షణం జాయింట్ కలెక్టర్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ గారిని ఆదేశాలిస్తూ పరిశీలించవలసిందిగా కోరడం జరిగింది... ఈ కార్యక్రమంలో. మాజీ కార్పొరేటర్. పల్లం పద్మ రవి. కొండరాజు శ్రమశక్తి అవార్డు గ్రహీత తెలంగాణ రాష్ట్రం. బత్తుల కుమార్ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కె వేణు. బి శ్రీను. ఎన్ వినీత్. మొదలగు వారు పాల్గొనడం జరిగింది

ఎల్‌నినో వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ విద్యుత్ సరఫరా చేసి పంటలకు సాగు నీరందించాం..

మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

ఎల్‌నినో వంటి క్లిష్ట వాతావరణ పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో వరి పంటలకు అదనంగా 3గంటలు విద్యుత్ సరఫరా చేసి రైతులకు సాగునీరు అందించామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు సోమవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఆరెంద, మల్లారం, వెంకటాపూర్, సర్నేపల్లి, నాగేపల్లి, అడవిసోమనపల్లి, ఖాన్‌సాయిపేట, సూరయ్యపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచులు జాడి రామస్వామి, పొట్ల లక్ష్మి (శ్రీకాంత్), తోటపల్లి పోచయ్య, గుమ్మడి సమ్మయ్య, గట్టు దామోదర్, మెరుగు సురేష్, ఆర్ల నాగరాజు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా, కాకర్లపల్లి కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి ధాన్యానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. రైతులు తొందరపడి స్థానికేతర వ్యాపారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని సూచించారు. నమ్మకమైన వ్యాపారులకు, మద్దతు ధర కంటే ఎక్కువ ధర వెంటనే చెల్లిస్తే వారికి విక్రయించవచ్చని, లేనిపక్షంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ పొందాలని సూచించారు. మాజీ ఏఎంసి చైర్మన్ ఆకుల కిరణ్, మాజీ వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్ లు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం అందుబాటులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అధిక ధర ఆశ చూపి ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం



డబ్బులు చెల్లించకుండా పరారయ్యే వ్యాపారుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, సిరిమూర్తి ఓదెలు, సర్పంచ్ కనవేన కొమురయ్య, మాజీ ఏ ఎం సి చైర్మన్ అజీం ఖాన్, సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య, వ్యవసాయ అధికారి నవ్య, ఎఈఓ ప్రత్యూష, కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జి అరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు దొరగోర్ల స్వప్న- ప్రవీణ్, కీర్తి సాయి, రెండ్ల కృష్ణ మూర్తి, ఎలిగేటి నరేష్, అరెల్లి సుచిత-వరుణ్, తాటి తిరుపతి, ఆకుల ప్రత్యూష -- సాయి కుమార్, జనగామ సడువలి, అక్కపాక సంపత్, తాళ్ళ సత్యనారాయణ, బిబ్బర కిషన్, గూడ రాజిరెడ్డి, చాట్లపల్లి హరీష్, మానేం మనోజ్, విస్సన్న, సత్యనారాయణ, లచ్చన్న, గడిపల్లి గట్టయ్య, రాజేందర్, ఆకుల శ్రీనివాస్, కనవేన ఓదెలు, రెండ్ల సందీప్, గడ్డం మల్లయ్య, గుమ్మడి రాజయ్య, ఎల్లవేన సమ్మయ్య, కొప్పుల చంద్రయ్య, కొటారి బాపు, ఆకుదారి అనిల్, కొటారి రాజు, కుడుదుల మహాదేవ్, సత్యనారాయణ, వెంకటేష్, మంథని రాములు,ఆకుల సందీప్, ఆర్ల వెంకన్న, కోరవేన కృష్ణ వంశీ, రేపాక శ్రీనివాస్, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, హమాలి సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

చెట్లకు పార్టీ రంగులు వేయించడం సమంజసం కాదు..

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన నాయకులు

దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్

మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలోని రోడ్డు డివైడర్ మధ్యలో ఉన్నటువంటి చెట్లకు గ్రామ సర్పంచ్ రాజకీయ పార్టీకి సంబంధించిన రంగు వేయించడం పై గ్రామంలో దుమారం రేపింది.ఈ సందర్భంగా వార్డు సభ్యులు, నాయకులు సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవో గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని వార్డు సభ్యులు నత్తి కళ్యాణి లక్ష్మణ్, రాము తదితరులు ఈ సందర్భంగా తెలియజేశారు. రఘువ పేట గ్రామ ప్రజల ప్రయోజనాల కోసం అధికారులను, రాజకీయ నాయకులు ప్రశ్నిస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ పాలకవర్గంలో తీసుకునే నిర్ణయాలు సమిష్టి నిర్ణయాలకు విరుద్ధంగా ఉంటున్నాయని అభ్యంతరాన్ని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నత్తి కళ్యాణి లక్ష్మణ్, రాము, దేశెట్టి శాంతా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన చేనేత కార్మికుల అందరికీ చేయూత పింఛన్లు మంజూరు చేయాలి

ఎంపీ ఓ కు వినతి పత్రం అందజేస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాప్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని చేనేత పెన్షన్ మండలం లొ.. దాదాపు 200.. మంది చేనేత పెన్షన్ కు ..దరఖాస్తు చేసుకున్నారు కానీ కేవలం 23..మంది కి మాత్రమే మంజూరు కావడం జరిగింది కాబట్టి ఈ రోజు మన మండల ప్రజావాణి లొ మరియు కలెక్టర్ జగిత్యాల జిల్లా ప్రజవాణి కలెక్టర్ గారికి మరొక సారి దరఖాస్తు లు చెక్ చేసి అర్హులకు చేనేత పెన్షన్ మంజూరు చేపించగలరని..కోరుతూ పెగడపల్లి మండల పద్మశాలి సేవా సంఘశీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమం లొ మండల అధ్యక్షులు. గాజుల గంగామల్లేశం. ఉపాధ్యక్షులు గాలిపల్లి సత్తయ్య. కార్యదర్శి భోగ గంగాధర్.. కోశాధికారి భోగ గోపి కృష్ణ. రాంనగర్ అధ్యక్షులు



మహేశని శంకరయ్య చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి ముల్క రాజేశం శాలపల్లి అధ్యక్షులు గుండేటి లక్ష్మి రాజం. కొండి రమేష్ మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఫ్యాక్స్ చైర్మన్ వకుళాభరణం శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి తో కలిసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ రైతులకు అండగా నిలుస్తూ, వారు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా విక్రయించుకునేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు,మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకవచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కొనుగోలు కేంద్రాల్లో ఇతర అవసరమైన సదుపాయాలతో పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, రైతుల కష్టానికి తగిన గౌరవం, ప్రతిఫలం దక్కేలా కృషి చేస్తామని రైతు రాజు కావాలన్నదే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమని రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా,రైతులకు ఉ చిత 24 గంటల కరెంటు మరి ఇంకా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అందిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కౌన్సిలర్ కొండ రాజశేఖర్ ఫ్యాక్స్ డైరెక్టర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

కరీంనగర్ మహా పాదయాత్రకు బీజేపీ శ్రేణులు

యాత్ర బస్సుకు జెండా ఊపి ప్రారంభించిన అధ్యక్షుడు అడప రాజు



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ జిల్లా వర్ధన్నపేట లో ఈరోజు ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా కరీంనగర్‌లో నిర్వహిస్తున్న మహా పాదయాత్రకు వర్ధన్నపేట మండలం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పాదయాత్రకు డిబయలుదేరిన బీజేపీ శ్రేణుల బస్సుకు బీజేపీ మండల అధ్యక్షుడు అడప రాజు జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అడప రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. దేశ అభివృద్ధికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు బీజేపీ కార్యకర్తలు క్రమశిక్షణతో, ఐకమత్యంతో ముందుకు సాగాలని రాజు పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన పోరాటమే బీజేపీ లక్ష్యం... కాంగ్రెస్ విధానాలపై రాజీలేని పోరాటమే మా నినాదం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కొండేటి సత్యం మైస రాము తేజ నాయక్ మండల ఉపదక్షులు కె.వి రంజన్ చెంగలచిరంజీవి ప్రధానకార్యదర్శి సింధం శ్రీను, బి జే వై ఎమ్ మండల అధ్యక్షుడు మణిదీప్ ఎస్టి మోర్చా జిల్లా కార్యదర్శి సంపత్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు రాకేష్ మల్లెపాక అనిల్ ప్రవీణ్ సాంబయ్య గిరి దేవేందర్ ప్రశాంత్ విష్ణు కార్తీక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొబేషనరీ డీఎస్పీలకు పోలీస్ విధులపై దిశానిర్దేశం చేసిన వరంగల్ సీపీ ఎన్.శ్వేత

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఇటీవల డీఎస్పీల నియామ కాల్లో ఎంపికైన వారిలో ఐదుగురు ప్రొబేషనరీ డీఎస్పీలు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 24 వారాల పాటు నిర్వహించ నున్న ప్రాక్టికల్ శిక్షణలో భాగం గా సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీ ప్రొబేషనరీ డీఎస్పీలతో మాట్లాడి, శిక్షణకాలాన్ని సమర్థవంతంగా వినియోగించు కుంటూ పోలీస్ శాఖ పనితీరు పై సమగ్ర అవగాహన పెంపొం దించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ల నిర్వహణ, నేరాల దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణ, పోలీస్ పరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో నేర్చుకోవాలని దిశానిర్దేశం చేశారు.పోలీస్ అధికారి విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీ, పారదర్శకత అత్యంత ముఖ్యమని, చట్ట పరిధిలో పనిచేస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవ హరిస్తూ,వారి సమస్యలను ఓపికగా విని సత్వర పరిష్కా రానికి కృషి చేయాలని తెలిపారు.ప్రజలకు పోలీస్ శాఖ పై నమ్మకం, భరోసా కల్పించే



విధంగా ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, శిక్షణ సమ యంలో నేర్చుకున్న అంశాలను భవిష్యత్తులో విధి నిర్వహ ణలో ఆచరణలో పెట్టాలని సీపీ సూచించారు.సీపీని కలిసిన ప్రొబేషనరీ డీఎస్పీలలో ధారావత్ సభిత, పల్లేటి సాయి ప్రత్యూష్ రెడ్డి, బుషిరెడ్డి శంతన్ కుమార్ రెడ్డి, రావిరాల యశశ్విని, జేరిపోతుల ఆంజనేయులు ఉన్నారు.


అవార్డు గ్రహీత శరత్ బాబుకు సన్మానం..

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగరంలో ఇటీవల నరకాసుర వధ ఉత్సవాల సందర్భంగా నా ఛాయాచిత్రానికి ప్రతిష్టాత్మక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందేలా నన్ను సత్కరించి, నా ఛాయాచిత్ర ప్రతిభను గుర్తించినందుకు నరకాసుర.కమిటీ నుండి ఇటువంటి ప్రశంసలు, గుర్తింపు పొందడం నాకు ఎంతో ఆనందాన్ని, గర్వాన్ని కలిగిస్తోంది. నా విజయాలను గుర్తించి,ఛాయాచిత్రకళ పట్ల నాకున్న అభిరుచిని ప్రోత్సహించి శాలువాతో మెమెంటో అందించిన, ఇంతటి చిరస్మరణీయమైన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నరకాసుర వధ ఉత్సవ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



వాయిదా వేద్దాం..



ప్రస్తుత డిజిటల్ యుగంలో.. చాలామంది స్మార్ట్‌ఫోనే ప్రపంచంగా బతికేస్తున్నారు. ఉదయం లేవగానే.. ఫోన్‌ను చేతిలోకి తీసుకుంటున్నారు. మంచం మీదినుంచే.. సోషల్ మీడియా మెసేజ్‌లు, తాజా వార్తలను తనిఖీ చేస్తున్నారు. అయితే, ఈ అలవాటు మెదడు పనితీరుపై తీవ్రంగా ప్రభావం చూపుతుందని న్యూయార్క్ విశ్వవిద్యాలయానికి చెందిన న్యూరో సైంటిస్ట్‌లు హెచ్చరిస్తున్నారు. ఉదయాన్నే ఫోన్‌లో తలదూర్చడం వల్ల.. ఆలోచనా విధానం, సృజనాత్మక సామర్థ్యం దెబ్బతింటుందని చెబుతున్నారు. ఉదయం మేల్కొన్న తర్వాతి మొదటి 15-20 నిమిషాలు మెదడుకు చాలా ముఖ్యమైన సమయం. అప్పుడే మెదడు 'పీక్ న్యూరోప్లాస్టిక్ మోడ్'లోకి ప్రవేశిస్తుంది. అంటే.. ఏదైనా నేర్చుకోవడానికి, మార్పులను స్వీకరించడానికి మెదడుకు ఉండే సామర్థ్యం. రాత్రంతా నిద్రలో ఉండి.. ఉదయాన్నే మేల్కొన్నప్పుడు ఈ సామర్థ్యం అత్యధిక స్థాయిలో ఉంటుందట. కాబట్టి, ఏదైనా ప్రేరణ కలగడానికి, దృష్టిని మెరుగుపరుచుకోవడానికి, లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, సృజనాత్మకంగా ఉండటానికి.. మెదడుకు ఇదే సరైన సమయమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కానీ, ఆ సమయంలో ఫోన్‌తో గడపడం వల్ల.. మెదడు సృజనాత్మక ఆలోచనలపై ప్రభావం పడుతుందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా.. ఉదయాన్నే ఏదైనా ఇబ్బందికర సమాచారం, వార్తల గురించి విన్నప్పుడు మెదడు 'హై అలర్ట్' మోడ్‌లోకి వెళ్తుందట. మంచం మీదినుంచి లేవడానికి ముందే.. మెదడులో ఆందోళన, ఒత్తిడి పెరుగుతుందట. దీనిని నివారించడానికి '20 నిమిషాల ట్రిక్'ను అనుసరించాలని చెబుతున్నారు. నిద్ర లేచిన వెంటనే కాకుండా ఫోన్‌ను చూడటాన్ని 20 నిమిషాలు ఆలస్యం చేయాలని చెబుతున్నారు. మొదటి 20 నిమిషాలు ప్రశాంతంగా, సానుకూలంగా ఏదో ఒక పనిచేయాలని సూచిస్తున్నారు. చిన్నపాటి ఎక్సర్‌సైజ్‌లు చేయడం, రోజువారీ చేయాల్సిన పనుల లిస్ట్‌ను తయారు చేసుకోవడం, ప్రధాన లక్ష్యాల గురించి ఆలోచించడం చేయాలని అంటున్నారు. ఈ చిన్న మార్పు.. మెదడుపై సానుకూల ప్రభావం చూపుతుందనీ, ఏకాగ్రత, సంతోషం పెరుగుతాయనీ చెబుతున్నారు.

వేళ్ల మధ్య దురద, పగుళ్లు ఇలా పోగొట్టుకోండి..



వర్షాకాలం వచ్చిందంటే చాలు, వాతావరణంలో తేమ పెరిగి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. వీటిలో సాధారణంగా కనిపించే ఒక సమస్య కాలి వేళ్ళ మధ్య ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా పాదం పగుళ్లు. దీనివల్ల చాలాసార్లు కాలి వేళ్ళ మధ్య విపరీతమైన దురద వస్తుంది, చర్మం పగులుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తే చాలు.

ఆవాల నూనె, వెల్లుల్లి : 2-3 వెల్లుల్లి రెబ్బలను ఆవాల నూనెలో వేసి వేడి చేయాలి. చల్లారిన తర్వాత ఈ నూనెను కాలి వేళ్ళ మధ్య రాయాలి. ఆవాలు, వెల్లుల్లిలో ఉండే యాంటీ-ఫంగల్, యాంటీ-బ్యాక్టీరియల్ గుణాలు పగుళ్లను, ఇన్ఫెక్షన్లను వేగంగా నయం చేస్తాయి. ఈ పద్ధతిని సాధారణంగా చాలా మంది ఉపయోగిస్తారు.

రావి చెట్టు బెరడు నీరు : రావిచెట్టు ఎండుబెరడునునీటిలో మరిగించాలి. ఆ గోరువెచ్చని నీటితో రోజుకు రెండుసార్లు 10-15 నిమిషాల పాటు పాదాలను కడగాలి. రావి బెరడులో యాంటీసెప్టిక్ గుణాలు ఉంటాయి, ఇవి గాయాలను, ఇన్ఫెక్షన్లను వేగంగా నయం చేస్తాయి.

పసుపు, కొబ్బరి నూనె : 1 చెంచా పసుపులో కొద్దిగా కొబ్బరి నూనె కలిపి పేస్ట్‌గా చేసి, పగుళ్లు లేదా ఇన్ఫెక్షన్ ఉన్న చోట రోజుకు రెండుసార్లు రాయాలి. పసుపు ఇన్ఫెక్షన్లను తొలగిస్తుంది కొబ్బరి నూనె తేమను అందించి చర్మం పొడిగా మారకుండా చూస్తుంది.

వేప ఆకుల మరిగించిన నీరు : 10-15 వేప ఆకులను నీటిలో మరిగించి, ఆ నీటితో రోజుకు రెండుసార్లు పాదాలను కడగాలి. వేపకు శక్తివంతమైన యాంటీబ్యాక్టీరియల్, యాంటీఫంగల్ గుణాలు ఉన్నాయి, ఇవి చర్మ సమస్యలను దూరం చేయడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి.

లక్షణాలు గుర్తిస్తే.. ప్రమాదం దూరం

క్యాన్సర్ కేసులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా క్యాన్సర్ మహమ్మారి అందర్నీ ప్రమాదంలోకి నెట్టేస్తున్నది. అయితే క్యాన్సర్ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే ప్రమాదాన్ని తగ్గించొచ్చు. సరైన సమయంలో వైద్యం తీసుకుంటే ప్రాణాపాయస్థితి నుంచి బయటపడి, సాధారణ జీవితం గడపొచ్చు. చాలామంది క్యాన్సర్ లక్షణాలపై అవగాహన లేక సమస్యను నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ పది లక్షణాలను గమనించి, వెంటనే వైద్యుణ్ని సంప్రదిస్తే.. ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చు.

అకస్మాత్తుగా బరువు తగ్గడం: ఒకే నెలలో నాలుగైదు కిలోలు తగ్గుతున్నారంటే జాగ్రత్త పడాలి. కిలోల కొద్దీ బరువు ఒకేసారి తగ్గితే, అది కడుపు, అన్నవాహిక, ఊపిరితిత్తులు, క్లోమ క్యాన్సర్ లక్షణం కావచ్చు.


ఎక్కువ అలసట: చిన్నచిన్న పనులకే ఎక్కువగా అలసిపోతున్నా, అది క్యాన్సర్ లక్షణం కావచ్చు. లుకేమియా లేదా లింఫోమా వంటి బ్లడ్ క్యాన్సర్లలో కూడా ఈ లక్షణం ఉంటుంది.

కణుతులు: మెడ, చంక మొదలైన చోట్ల కొత్తగా గడ్డలు కనిపించినా, లేదాచిన్న గడ్డలుగట్టిపడినా,పెద్దగాపెరిగినా వెంటనేడాక్టర్‌ను సంప్రదించాలి.అదిరొమ్ము,వృషణాలు,శోషరస సంబంధితక్యాన్సర్ కావచ్చు.

చర్మం-పుట్టుమచ్చల్లో మార్పు: కొత్త పుట్టుమచ్చలు పుట్టుకురావడం, పాత మచ్చల రంగు, పరిమాణంలో మార్పులు, వాటిలోంచి రక్తం రావడం లాంటివి క్యాన్సర్ లక్షణాలుగా చెబుతారు. అందుకే చర్మ సమస్యలను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయొద్దు.

బ్లీడింగ్ ప్రమాదమే: మూత్రం, మలం, వాంతి, దగ్గులో రక్తం కనిపిస్తే, వెంటనే అప్రమత్తం అవ్వాలి. అవన్నీ మూత్రాశయ, పెద్దపేగు, కడుపు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు దారితీసే అవకాశాలు ఉంటాయి.

ఆగని దగ్గు: వారాలు గడిచినా దగ్గు తగ్గకుండా, రక్తం పడుతున్నట్లయితే అది కేవలం ఇన్ఫెక్షన్ కాకపోవచ్చు. గొంతు, ఊపిరితిత్తులు, థైరాయిడ్ క్యాన్సర్‌కు సూచన అనుకొని జాగ్రత్తపడటం మంచిది.




అజీర్తి-మింగడంలోఇబ్బంది: ఆహారం మింగడంలో ఇబ్బందిగా ఉన్నా,ఛాతీలోమంట, అజీర్తి సమస్యలుదీర్ఘకాలంగా ఉంటే,వెంటనే అప్రమత్తం అవ్వాలి.అది గొంతు,కడుపు,అన్నవాహికక్యాన్సర్‌కు దారితీయొచ్చు.

విసర్జన వేళల్లో మార్పులు: మల విసర్జన సమయాల్లో మార్పులు, అతిసారం, మలబద్ధకం, మలంలో రక్తం, మూత్రంలో మంట మొదలైనవి మూత్రాశయ, పెద్దపేగు, వీర్యగ్రంథి క్యాన్సర్ లక్షణాలు. వీటిలో ఏవి ఎక్కువ రోజులున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.

విపరీతమైన నొప్పి: ఎముకలు, క్లోమం, అండాశయాల్లో క్యాన్సర్ ఉన్నప్పుడు.. కడుపు, వీపు లేదా కీళ్లలో నొప్పి విపరీతంగా ఉంటుంది. రోజులు గడిచినా ట్యాబ్లెట్లతో తగ్గకుంటే, వైద్యుణ్ని కలవడం అవసరం.

రాత్రుళ్లు చెమటలు: తరచూ జ్వరం, రాత్రుళ్లు చెమటలు పట్టడం, వరుసగా ఇన్ఫెక్షన్లు లాంటివి కూడా క్యాన్సర్ లక్షణాలు అయ్యుండొచ్చు. ఈ లక్షణాలు కనిపించినంత మాత్రాన కంగారు పడాల్సిన అవసరం లేదు. ఇవి దీర్ఘకాలం కొనసాగితే మాత్రం జాగ్రత్తపడటం తప్పనిసరి. కీడెంచి మేలెంచడం మంచిది కదా! ఈ తరహా లక్షణాలు వారాల తరబడి అలాగే కొనసాగుతూ ఉంటే.. వైద్యుణ్ని సంప్రదించడం తప్పనిసరి. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోకుండా ఉంటుంది.

యువతలో గుండెపోటులు ఎందుకు..



హైదరాబాద్, : ఇటీవల ఉప్పల్‌లో ఓ యువకుడు బ్యాడ్మింటన్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీనికి కారణం అతడికి సడన్ కార్డియాక్ అరెస్ట్ కావడమే. సికింద్రాబాద్‌కు చెందిన 24ఏళ్ల యువకుడు జిమ్‌లో కసరత్తులు చేస్తూ ఇటీవల గుండెపోటుతో అక్కడికక్కడే చనిపోయాడు. ఇక్కడా గుండెపోటే కారణం. ఇలా ఇటీవల చాలామంది యువకులు ముఖ్యంగా 30 ఏళ్లలోపే గుండెపోటుకు గురవుతున్నారు. వీటన్నిటికీ కారణాలేంటి? ఈ యువత గుండెకు ఏమైంది. అంత వీక్‌గా మనోళ్లు ఉన్నారా? అన్న అంశాలు ఇప్పుడు చర్చనీయాంశం కానున్నాయి.తమ దగ్గరికి వచ్చే గుండె జబ్బు బాధితుల్లో యువకులే ఎక్కువగా ఉంటున్నారని హృద్రోగ నిపుణులు కూడా చెబుతున్నారు. ఒకప్పుడు 50, 60 ఏళ్ల వయసు దాటిన వారిలోనే కనిపించే గుండె జబ్బులు.. ఇప్పుడు 20-30 ఏళ్ల వయసు వారిలోనూ చోటు చేసుకుంటున్నాయని హెచ్చరిస్తున్నారు. రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడడం, కండరాల వాపు వంటి వాటితో పాటు అంతకుముందు కుటుంబంలో ఎవరికో ఒకరికి ఈ జబ్బులు ఉంటేఈ పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. చిన్నప్పటి నుంచే జంక్ ఫుడ్‌ను అధిక మొత్తంలో తీసుకుంటుండటం వల్ల కొవ్వు శాతం పెరిగి గుండె స్పందనల్లో తేడాలొస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. కొందరికి పుట్టుకతోనే గుండె జబ్బులు వస్తాయంటున్నారు. ఇక మాదక ద్రవ్యాలు, ధూమపానం, మద్యపానం చేసే వారిలోనూ గుండె సమస్యలొచ్చే ముప్పు అధికమని అంటున్నారు. అందుకే 25 ఏళ్ల దాటినప్పటి నుంచే గుండె ఆరోగ్యాన్ని తెలిపే పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.చిన్న వయసులోనే క్రీడాకారులు ఇలాంటి ఆకస్మిక మరణానికి గురైతే హెచ్‌సీఎం- హైపర్‌ట్రోఫిక్ కార్డియోమయోపతి కారణం అయి ఉంటుందన్నారు. ఈ వ్యాధి ఉన్న వారిలో గుండె కండరాలు లావుగా ఉంటాయి. ఇది వంశపారంపర్యంగా వచ్చి ఉంటుంది. వ్యాయామం చేసే సమయంలో గుండె నిమిషానికి 210 సార్లకంటే ఎక్కువగా కొట్టుకోవడం ద్వారా దాని చలనం ఆగిపోయి.. రక్తప్రసరణ జరగకుండా చనిపోతారు. యువకుల్లోనే ఇలాంటివి కనిపిస్తాయి. అథ్లెట్లు, క్రీడాకారులు కొన్ని రకాల స్టెరాయిడ్లు వినియోగించినా కండరాలు అధికంగా సంకోచ వ్యాకోచాలకు గురై ఒక దశలో ఆగిపోయి చనిపోతారు. వ్యాయామానికి ముందు యువకులు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి. తల్లిదండ్రులకు ఇతర రక్తసంబంధీకులకు గుండెజబ్బులు ఉంటే వారు జాగ్రత్తలు తీసుకోవాలి.అలాగే మధుమేహం, అధిక రక్తపోటు రక్తనాళాలను దెబ్బతీసి, కొవ్వు పేరుకుపోయి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. షుగర్ ఉంటే 2 నుంచి 3 రెట్లు ఎక్కువ ముప్పు ఉంటుంది. కొవిడ్ వైరస్ గుండె కండరాలకు వాపు కలిగించవచ్చు. ఇది కూడా గుండె పోటు ప్రమాదాన్ని పెంచవచ్చు. యువతలో గుండెపోటు నివారించడా నికి పండ్లు, కూరగాయలు, చేపలు, చికెన్, తృణధాన్యాల వంటి ఆహారాన్ని తీసుకోవాలంటున్నారు డాక్టర్లు. రోజూ ఎక్సర్‌సైజులు చేయాలని సూచిస్తున్నారు. 40 సంవత్సరాలు పైబడిన వారు నడుస్తూనో.. వ్యాయామం చేస్తూనో.. గుండెనొప్పితో కుప్పకూలిపోతు న్నారు. కార్డియాక్ అరెస్టు కావడమే ఇలాంటి ఘటనలకు కారణం.రక్తనాళాల్లో బ్లాక్‌లు ఉన్నా.. ముందే గుర్తించకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. ఆహారం ఊపిరితిత్తులకు చేరడం వల్ల రక్తనాళాల్లో అడ్డుపడి మృత్యువాత పడతారు. స్టెరాయిడ్లు వాడకూడదు. చిన్న వ్యాయామాలకైనా.. పరిగెత్తినా అలసటగా ఉంటే వెంటనే గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. సడన్ స్ట్రోక్ వచ్చే వారిలో సగం మంది ఆస్పత్రికి చేరకుండానే మరణిస్తున్నారు. గుండెపోటు వచ్చిన తొలి గంటను గోల్డెన్ అవర్ అంటారు.. అప్పుడు తక్షణ చికిత్స అందిస్తే బాధితుడి కాపాడుకోవచ్చు. సీపీఆర్ చేయడం ప్రతీ ఒక్కరు నేర్చుకోవాలంటున్నారు వైద్యులు.

రాత్రి పూట యాలకుల పాలను తాగితే ఎన్నో లాభాలు..



యాలకులు మన వంట ఇంట్లో సుగంధ ద్రవ్యాలుగా ఎప్పటి నుంచో ఉన్నాయి. మసాలా వంటకాల్లో యాలకులను ఎక్కువగా వేస్తుంటారు. చికెన్, మటన్ తోపాటు శాకాహార మసాలా వంటకాలు, స్వీట్లలో యాలకులను ఉపయోగిస్తారు. దీంతో వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే యాలకులను రాత్రి పూట పాలలో మరిగించి ఆ పాలను తాగాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. యాలకుల పాలను రోజూ తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. యాలకుల పాలను తాగడం వల్ల ట్రిప్టోఫాన్ లభిస్తుంది. ఇది ఒక అమైనో యాసిడ్. నిద్రను ప్రేరేపిస్తుంది. శరీరంలో సెరొటోనిన్ అనే హార్మోన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి ఉన్నవారు రాత్రి పూట యాలకుల పాలను తాగితే ప్రయోజనం ఉంటుంది.

మానసిక ఆరోగ్యానికి..: యాలకుల పాలను తాగడం వల్ల నాడీ మండల వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గి డిప్రెషన్ నుంచి బయట పడతారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. మెదడు చురుగ్గా మారి యాక్టివ్ గా ఉంటుంది. మరుసటి రోజు ఉత్తేజంగా పనిచేస్తారు. యాలకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. అసిడిటీ, కడుపు నొప్పి ఉన్నవారు ఈ పాలను తాగితే ఎంతగానో ప్రయోజనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. యాలకుల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించడంలో సహాయం చేస్తాయి. దీంతో

కచ్చితంగా రోజూ తాగండి..!

కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. అలాగే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దీంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

బీపీ తగ్గేందుకు..: యాలకుల్లో పొటాషియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తాయి. యాలకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిల్లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. యాలకుల పాలను తాగడం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షించుకోవచ్చు. గుండె సంబంధిత వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా గుండె పోటు రాకుండా ఉంటుంది. యాలకుల్లో సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్, యాంటీ సెప్టిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల యాలకుల పాలను సేవిస్తే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్ల ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

వాపులు, నొప్పులకు..: యాలకుల పాలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ సమస్య తగ్గుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. యాలకుల పాలలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. క్యాల్షియం, ప్రోటీన్లు, విటమిన్ డి, అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా రక్షిస్తాయి. ఎముకలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. మెటబాలిజం పెరిగేలా చేస్తాయి. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఒక కప్పు పాలలో 2 లేదా 3 యాలకులను వేసి బాగా మరిగిస్తే యాలకుల పాలు రెడీ అవుతాయి. కాస్త తేనె కలిపి తాగితే రుచిగా ఉండడమే కాదు, అనేక ప్రయోజనాలను అందిస్తాయి.

పుట్టగొడుగుల్లో పోషకాలు పుష్కలం



ఈ సీజన్‌లో సహజసిద్ధంగా లభించే పుట్టగొడుగుల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పుట్టగొడుగుల్లో సెలీనియం, విటమిన్ సి, కోలిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. యాంటీ ఆక్సిడెంట్లతో పాటు, పుట్టగొడుగుల్లో ప్రోటీన్, బి-కాంప్లెక్స్ విటమిన్లు, ఫైబర్ కూడా ఉంటాయి. ఈ పోషకాలన్నీ కలిసి కణం, కణజాల నష్టాన్ని నిరోధించడంలో సహాయ పడతాయి. రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. ఇందులో ఉండే విటమిన్ డి ఎముకలు, కీళ్ల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది. పుట్టగొడుగుల్లో ఎర్గోస్టెరాల్ అనే 'ప్రోవిటమిన్' ఉంటుంది. ఇవి సూర్యరశ్మికి గురైన తర్వాత విటమిన్ డిగా మారుతుంది. విటమిన్ డి సాంద్రతను పెంచడంలో ఇది సహాయపడుతుంది. పుట్టగొడుగుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, బి-కాంప్లెక్స్ విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. బీటా-గ్లూకాన్ అనేది పుట్టగొడుగుల్లో సాధారణంగా కనిపించే ఒక కరిగే ఫైబర్. ఈ కరిగే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పుట్టగొడుగుల్లో గ్లూటాతియోన్, విటమిన్ సి, సెలీనియం వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మంపై ముడతలు రాకుండా సహాయపడతాయి.

గోదావరి అర్బన్ మంథని బ్రాంచ్‌ను సందర్శించిన ఎండీ ధనంజయ్ తాంబేకర్..

టిసత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్



గోదావరి అర్బన్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ పెద్దపెల్లి జిల్లా మంథని శాఖను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ధనంజయ్ తాంబేకర్ సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగులు, ఖాతాదారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బ్యాంకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలు, వివిధ పథకాల గురించి వివరంగా చర్చించారు. దేశంలోని ఆరు రాష్ట్రాల్లో 100కు పైగా శాఖలతో విస్తరించి ఖాతాదారులకు నాణ్యమైన, వేగవంతమైన బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామని ఎండీ తెలిపారు. ఖాతాదారుల సంతృప్తే బ్యాంకు ప్రధాన లక్ష్యమని, ప్రతి ఖాతాదారుడికి మెరుగైన సేవలు అందిస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఉద్యోగులకు సూచించారు. ఈ సందర్భంగా ఖాతాదారులతో నేరుగా మాట్లాడి బ్యాంకు సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. బ్యాంకు ద్వారా అందిస్తున్న పొదుపు పథకాలు, డిపాజిట్లు, రుణ సదుపాయాలు, ఇతర సౌకర్యాల గురించి వివరించారు. అనంతరం మంథని పట్టణ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యత, ఘనమైన చరిత్ర గురించి మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు వివరించారు. మంథని ప్రాంతానికి ఉన్న చారిత్రక గొప్పతనాన్ని ఎండీకి తెలియజేశారు. ఖాతాదారుల విశ్వాసం, ఉద్యోగుల కృషితో గోదావరి అర్బన్ బ్యాంక్ మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఎండీ ధనంజయ్ తాంబేకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్ ఆఫీస్ రికవరీ ఆఫీసర్ పాముల విజయ్, లీగల్ ఆఫీసర్ ఓం ప్రకాష్ చించోకర్, మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, ఖాతాదారులు కొత్త శ్రీనివాస్ గుప్తా , సిరిపురం సురేష్, రావుల సతీష్, బ్రాంచ్ మేనేజర్ నాగుల రమేష్, కొరవేన రమేష్, లక్కాకుల శంకర్, గణేష్, శిరీష, సాయిరాం పాల్గొన్నారు.

రుద్రేశ్వర ఆలయంలో నందిశ్వరునికి ప్రత్యేక పూజలు..

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్



చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో కార్తీక ద్వితీయ సోమవారం ఉదయం నాలుగున్నర గంటల నుండి భక్తుల కోలాహలాల మధ్య ఉత్తిష్టగణపతికి పంచామృతాభిషేకం, రుద్రేశ్వర స్వామికి క్షీరాభిషేకం నిర్వర్తించి మహన్యాస పూర్వక రుద్రాభి షేకం అనంతరం 300 మంది శివ భక్తులకు నమక చమకా దులతో రుద్రాధ్యాయంతో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వర్తించునైది. వృషభ చతుర్దశి నందీశ్వర చతుర్దశి పురస్కరించుకొని పురాత నమైన ప్రాచీనమైన నందీశ్వ రునికి పుట్ట తేనెతో అభిషేకం నిర్వర్తించి నందీశ్వర నామ ములతో నందీశ్వరుని అర్చించి నీరాజనమంత్ర పుష్పాలు సమర్పించినైది. నంది పరమేశ్వరుని వాహనం ప్రధాన సేవకుడు ద్వారపాల కుడు నంది నంది అంటే సంతోషాన్ని ఇచ్చేవాడు అని అర్థం శివుని గణాలలో మొదటివాడు నందీశ్వరుడే అందుకే శివుడికి నంది వాహనుడు అని మరో పేరు శిలాధరుడు అనే మహర్షి సంతానం కోసం శివుని గురించి ఘోర తపస్సు చేశాడు శివుడు ప్రత్యక్షమై నీకు నాలాంటి కొడుకు పుడతాడని వరం ఇచ్చాడు అప్పుడు యజ్ఞం చేస్తుండగా భూమి నుండి బాలుడు ఉద్భవించాడు అతడే నంది నంది చిన్న వయసులోనే వేదాలు శివతత్వం నేర్చుకు న్నాడు శివుడి పట్ల అపార భక్తితో తపస్సు చేయగా శివుడు అతనిని తన వాహనం గా చేసుకొని తన గణాలకు అధిపతి చేశాడు ప్రతి శివాలయంలో గర్భగుడి ఎదురుగా నంది ఉంటాడు నంది ఎప్పుడు శివుడి వైపే చూస్తూ ఉంటాడు దీనికి అర్థం ఏమిటంటే భక్తుడు ఎప్పుడూ దేవుని వైపే దృష్టి పెట్టాలి.

వేరే వైపు మనసు పోనివ్వకూడదని అర్థం నంది ధర్మానికి ప్రతి రూపం ధర్మం నాలుగు పాదాల మీద నిలబడుతుంది నంది యొక్క నాలుగు కాళ్లు నిత్యం సౌచం దయ తపస్సు వరం అనే నాలుగు ధర్మాలకు గుర్తు ప్రతినెల త్రయోదశి రోజున వచ్చే ప్రదోషకాలంలో శివుడు నంది కొమ్ముల మధ్య ఆనంద తాండవం చేస్తాడని పురాణం ఈరోజు పూజా కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి డి అనిల్ కుమార్, బిజెపి నాయకులు గంద్రాతి రాజు ,మార్వాడి సంక్షేమ సంఘం నాయకులు లక్ష్మణదాస్ మరియు హైదరాబాద్ కు చెందిన ఆధ్యాత్మిక ప్రసంగురాలు శోభారాణి వేలాది మంది భక్తులకు కార్తీక సమారాధన నిర్వహించారు. రేపు తేదీ 24/ 11/ 26 మంగళకరమైన మంగళవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని రుద్రాభిషేక ములు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు నిర్వహించబడును. సాయంత్రం 7:30 గంటలకు వేలాదిమంది మహిళల ఆధ్వర్యంలో లక్ష వత్తులతో మహాదీపార్చన నిర్వహించ బడును. తాడూరి రేణుక శిశు బృందంతో కూచిపూడి నిత్య ప్రదర్శనలు నిర్వహించబడును భక్తుల సౌకర్యం కొరకు క్యూలై న్స్ ఏర్పాట్లు, మంచినీరు, విద్యుత్ అలంకరణ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో డి అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఈరోజు వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, వేద పండి తులు మణికంఠ శర్మ, దత్త కుమార్ శర్మ ప్రణవ్ శ్రవణులు నిర్వహించారు.

అర్హులైన ప్రతి కుటుంబం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కౌన్సిలర్ ఎరుకల ప్రవంతి రమేష్ బాబు



టిసత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి 4వ వార్డులో ప్రత్యేక నమోదు కేంద్రాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. గంగాపురి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో అర్హులైన కుటుంబాల వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల ప్రవంతి రమేష్ బాబు మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబం నుంచి 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన ఒకరు ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

గంగాపురి, లైన్ గడ్డ ప్రాంతాలకు చెందిన అర్హులైన ప్రజలు తమకు కేటాయించిన గంగాపురి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నమోదు కేంద్రానికి అవసరమైన పత్రాలతో హాజరై వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా వార్డు కౌన్సిలర్ గా తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఆఫీసర్ ప్రవీణ్, ఆర్పీలు శ్యామల, స్రవంతి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ శిల్పి మానవ హక్కుల దివ్య జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..

దట్నూర్ గ్రామ సర్పంచ్ బెక్కం గంగారాం..



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాప్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సామాజిక సేవా కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు,మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దట్నూర్ గ్రామ సర్పంచ్ బెక్కం గంగారాం మరియు వార్డు సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు..

భారత రాజ్యాంగ శిల్పి మానవ హక్కుల దివ్య జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ ప్రతి పౌరునికి హక్కును కల్పించినరు అంబేద్కర్ అని కొనియాడారు. సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్, సిరికొండ తిరుపతి, వేల్పుల రాజేష్, మారంపెల్లి రఘు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెవులమద్ది రమేష్, 7వ వార్డు సభ్యులు బికం నరసవ్వ రవి,3వ వార్డు సభ్యులు బెక్కం బాబు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడికి రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందించిన ఎమ్మార్వో రఫతుల్లా హుస్సేన్..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి గాయత్రి బ్యాంకు,మంచిర్యాల,ఖాతాదారులైన తోగిటి శివ ప్రమాదవశాత్తు మరణించగా,మృతుడికి గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా అతని అమ్మ అయిన తోగిటి నాగకు 2లక్ష ల రూపాయల ప్రమాద భీమా చెక్కును మంచిర్యాల ఎమ్మార్వో రఫతుల్లా హుస్సేన్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ కేలేటి ప్రవీణ్ జి.సుధాకర్, సీనియర్ ఆఫీసర్ ఆర్.రమేష్ జూనియర్ ఆఫీసర్ లు ఈ.శివ కుమార్ ఎస్.సాగర్ పాల్గొన్నారు. అలాగే రైతులకు 10.50% జూవతీ ఖఅఅబఎ చొప్పున వ్యవసాయ రుణాలను అందిస్తున్నామని తెలియజేశారు. మంచిర్యాల పరిసర గ్రామాలలో బ్యాంకింగ్ కరెస్పాండెంట్లను నియమించడం ద్వారా పెన్షనర్లు ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను అందుబాటులోకి తెచ్చారని ప్రశంసించారు. బ్రాంచి మేనేజర్ కేలేటి ప్రవీణ్ మాట్లాడుతూ వినియోగదారులకు 24 గంటలు ఏటీఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా మంచిర్యాల పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నామని అలాగే తక్కువవడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రామకు అత్యధికంగా రూ॥9000/-తో ఋణాలను అందిస్తున్నాము సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో జిరాక్స్ ల ను బ్యాంకు యందే ఉచితంగా,అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని, అలాగే కిసాన్ వికాస్ పత్రాలు పోస్టుఆఫిస్ డిపాజిట్లపై కేవలం 0.83 పైసలకే అనగా 10%రూా రేటుకి ఋణాసౌకర్యం అందిస్తున్నామని వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా ఆయన కోరారు.

పట్టణంలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించాలి మంత్రి వివేక్ దృష్టి పెట్టాలని టిడిపి డిమాండ్

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి



మందమర్రి పట్టణంలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని హాస్పటల్ కొత్త భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు,టిడిపి పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్, ఆయన మాట్లాడుతూ చెన్నూరు ఇంచార్జ్ బి. సంజయ్ కుమార్ మందమర్రి లో వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని డిమాండ్ చేస్తే మంత్రి మందమరిలో 50 పడకల ఆసుపత్రి ఖ్యాతనపల్లి లో 50 పడకల ఆసుపత్రిని నిర్మిస్తామని మూడు నెలలు అవుతున్నపట్టించుకోవడంలేదని పట్టణంలోని యాపల్ ఏరియా ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించి అక్కడ డ్యూటీ డాక్టర్ లక్ష్మీ ప్రసన్న సిబ్బంది తో మాట్లాడి అక్కడి సమస్యల గురించి పరిశీలించడం జరిగిందని 50 వేల జనాభా గల ప్రాంతంలో ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కనీస అవసరాల పట్టించుకోకుండా గవర్నమెంట్ హాస్పటల్ పై నిర్లక్ష్యం వహిస్తు ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలకు లేనిపోని హామీలు ఇస్తూ ఎన్నికలలో గెలిచిన తర్వాత ప్రజల కనీస అవసరాలు పట్టించుకోని ప్రభుత్వాల ను ప్రజలు గమనిస్తున్నారని ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం తాగునీరు లేని దుస్థితి ఏర్పడ్డదని ఈ వ్యవస్థ ఎటు పోతుందని ఆయన విమర్శించారు.

గుండెనొప్పి పాముకాట్లతో మందమర్రి లో వైద్యం దొరకక మంచిర్యాల పోయే క్రమంలో ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకోని నాథుడే లేడని ఆయన విమర్శించారు.ఈ సమస్యలపై ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా మందమర్రి మండల కేంద్రంలో పాల చెట్టు ప్రాంతంలో హాస్పటల్ ను నిర్మిస్తే మామిడి గట్టు ఆదిల్పెట్ గుడిపల్లి సారంగపెల్లి తుర్కపల్లి పొన్నారం గ్రామలతోపాటు మందమర్రి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వంద పడకల ఆసుపత్రి నిర్మించి అన్ని వసతులు కల్పించాలని 24 గంటలు డాక్టర్లు డ్యూటీలో ఉండేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ల కొరత మందుల కొరత సిబ్బంది కొరతలేకుండా చేసి ప్రజలకు అండగా ఉండాలని ఆయన అన్నారు.

ఇప్పటికైనా మంచిర్యాల జిల్లా వైద్య అధికారి మంత్రి వివేక్ కు దృష్టి పెట్టి 50 పడకల ఆసుపత్రి నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షురాలు జూపాక సంధ్య ఉపాధ్యక్షులు కరిడి తిరుపతి వాడ్నాల సత్యనారాయణ బంగారాలా రమ్య శ్రీధర్ పార్వతమ్మ, పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కౌన్సిలర్..

డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్



క్యాతనపల్లి మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన ఇళ్ల జయరామ్ కి వెన్నెముక సర్జరీ చికిత్స జరగడంతో మంత్రి వివేక్ వెంకటస్వామి చొరవతో జయరామ్ కి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించగా సోమవారం కౌన్సిలర్ పల్లె శ్రీదేవి-రాజు ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు రాజేశ్వరి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బతుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పల్లె దినేష్, 18వ వార్డు ఇంచార్జి కిట్టు కృష్ణకాంత్ నాగరాజు,డాక్టర్ రాజన్న, మల్లెతుల రాజేశం, ఆడెపు చంద్రమోహన్‌లు పాల్గొన్నారు.

చంద్రపూర్ స్టేజ్ వద్ద బస్సు దిగుతూ కాలుజారి కింద పడ్డ కడారి లింగమ్మ గోదావరిఖని దవఖానకు తరలించిన 108 సిబ్బంది..

టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కడారి లింగమ్మ అనే చందనాపూర్ కి చెందిన 60 సంవత్సరాల వృద్ధురాలు గోదావరిఖనిలో మంథని కి వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కినది చందనాపూర్ సమీపంలో బస్సు దిగుచుండగా కిందపడి కుడి కాలు మడిమ భాగంలో తీవ్ర గాయమై రక్తస్రావం అయినది. బస్సులో ఉన్నవారు మంథని 108 అంబులెన్స్ ఫోన్ చేయగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మీడియా టెక్నిషియన్ వంశీధర్ రెడ్డి ,పైలట్ హబీబ్ లు తక్షణమే స్పందించి రక్తస్రావం అయిన గాయానికి రక్తస్రావాన్ని నివారిస్తూ ప్రథమ చికిత్స అందిస్తూ... గోదావరిఖనిలోని జిజిహెచ్ హాస్పిటల్లో అడ్మిట్ చేయడం జరిగినది. పెద్దమనుషులు చిన్నపిల్లలు బస్సు దిగేటప్పుడు ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లు గమనించాలని ప్రజలు ప్రయాణికులు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు

కరీంనగర్ బిజెపి మహా పాదయాత్రకు తరలివెళ్లిన మెట్ పల్లి బిజెపి నాయకులు..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి ప్రతినిధి



జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోసోమవారం హౌచలో కరీంనగర్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హౌనిర్వహిస్తున్నటువంటి ప్రజాస్వామ్య రక్షణకై మహా పాదయాత్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఇండి కుటమి చేస్తున్న అసత్య ప్రచారాలను కుట్రలను తిప్పికొడదాం అని నిర్వహిస్తున్నటువంటి మహా పాదయాత్రలో బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ గారు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుహౌహౌసురభి నవీన్ కుమార్ హౌఆధ్వర్యంలో ఈ మహా పాదయాత్రలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున మెట్పల్లి నుండి తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ బొద్ద రమేష్ బిజెపి నాయకులు అరిసె మురళి అరిగేల రాకేష్ కొల్లేపు శ్రీనివాస్ తోకల సత్యనారాయణ సుంకేటి విజయ్ మర్రి నందకిషోర్ సుంకే అశోక్ తోపారం రాజేందర్ తోకల గంగ నరసయ్య శ్రీరామ్ శివ బొద్ద నరేష్ బొద్ద గౌతం అంబల్ల జగన్ కాదాస్తు శ్రీనివాస్ ఆర్మూర్ రాజయ్య తాళ్ల పెల్లి సతీష్ గుండవేని శేఖర్ నితిన్ సాగర్ తదితర బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com